


# అనార్కలీ

## నాంది

నాసాంతే కృతదృష్టి రవ్యవహితా భ్రూర్వ్యాప్తచర్మాసనే
నిష్ఠామగ్రిత బాహ్యవస్తు విషయా యా బ్రహ్మరంధ్రోద్గతైః
తేజోభిర్బహుళ సైంద్రవైః ప్రచలితైః మూర్ధ్నావృతేవాంశుభిః
సర్గస్థిత్యపహార హేతు రవతాత్ శైవార్ధసీమంతినీ

సూత్రధారుడు (ప్రవేశించి)

నూత్నమార్గ విరచిత దృశ్యకావ్య దిదృక్షువులు వ్యంగ్యవేత్తలు నగు పారిషదులకొకమనవి. ఆర్యమిశ్రులు తమతో మనవిచేయుమని నాకు గురుస్థానమైన యీ మహాకవి నన్నిట్లాజ్ఞాపించినాడు. ఆయనమాటలివి.

తేఁకు తేపకుఁ 'మొలకదేరినబత్తిని మత్పితృప్రతి
ష్ఠాపిత శైవలింగము కడంక భజించెద నాత్మవారణా
సీపుర నేతభృంగిరిట శిష్యుని దిగ్వసనుఁ త్రిలోకర
క్షాపతి నందమూరుపురసక్తు మదశ్రికణాలి హేతువుఁ

## రంగము ౯

[కారాగృహము] (ప్రవేశము: అనార్కలీ మూర్ఛిత సలీము)

సలీము

అయ్యో! ప్రియురాల! (మూర్ఛపోవును)

కావలివాడు

(ప్రవేశించి) ఆహా! ఇది యేమి? ఇరువురు నిట్లుండిరి? చక్రవర్తి కీయుసురు తప్పక తగులును (నీళ్ళు తెచ్చి చల్లును)

సలీము

(లేచి) దేవీ! (అనార్కలీని కౌగిలించుకొనును)

అనార్కలీ

(లేచి) మనోహరా! (ఇద్దరును కౌగిలించుకొని యేడ్తురు)

కావలివాడు

మహాపనాహ్‌! ఇట్లు మీ రిర్వురును దుఃఖించుచుండ నెట్లు? ప్రభూ! కాలము గడచుచున్నది

